రాగం: మధ్యమావతి

తాళం: ఆది

అదివో అల్లదివో శ్రీహరివాసము

పదివేలశేషుల పడగలమయము

1. అదె వేంకటాచల మఖిలోన్నతము

అదివో బ్రహ్మాదుల కపురూపము

అదివో నిత్యనివాస మఖిలమునులకు

అదె చూడుడదె మొక్కుడానంద మయము

2. చెంగట నల్లదివో శేషాచలము

నింగినున్న దేవతల నిజవాసము

ముంగిట నల్లదివో మూలనున్న ధనము

బంగారు శిఖరాల బహు బ్రహ్మమయము

3. కైవల్య పదము వేంకటనగమదివో

శ్రీవేంకటపతికి సిరులైనది

భావింప సకల సంపదరూపమదివో

పావనములకెల్ల పావనమయము